## ప్రత్యేక పూజలు నిర్వహించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 10:** కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయంలో శివుని దర్శించుకుని లిగోమాతకు పూజ చేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి చనగాని రాజశేఖర్ గౌడ్ వంటెపాక నక్షత్ తదితరులు పాల్గొన్నారు

## రామన్నగూడెంలో వీధి దీపాల ఏర్పాటు



**తొలి అక్షరం/కొడకండ్ల ఫిబ్రవరి 10:** పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు యశస్విని రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డి గారి సహకారంతో రామన్నగూడెం గ్రామానికి రెండు వీధి దీపాలుమంజూరయ్యాయి. వాటిని మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ కునుసోతు యాకుబ్ నాయక్ కు అందచేయడం జరిగింది. వాటినిగ్రామ సర్పంచ్ పర్యవేక్షణలో నిర్ణీత ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు వాటికి కేటాయించిన ప్రాంతాలు మొదటగా ఒక వీధి దీపం బీసీ కాలనీ బస్ స్టాప్ వద్ద, రెండవ వీధి దీపం ఎస్సీ కొత్త కాలనీలో ఈ దీపాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో చీకటి సమస్య తొలగి, ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



**తొలి అక్షరం/కొడకండ్ల ఫిబ్రవరి 10 :** సేవా లాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ,ప్రతి ఒక్క బంజారా బిడ్డలు సేవలాల్ మహారాజ్ బాటలో నడవాలని, బంజారాల చరిత్ర ను ప్రతి ఒక్కరు తెలుసుకొని వాటి ఆశయ సాధనకు ముందుకు నడవాలని ప్రవీణ్ నాయక్ కోరారు. ఫిబ్రవరి 15 న బంజారాల ఆరాధ్య దైవం సద్గురూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడమే కాకుండా ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని మరియు ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించాలని ప్రతి జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆధ్వర్యంలో మరియు ప్రతి మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆధ్వర్యంలో గిరిజన గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఫిబ్రవరి 15 న ఘనంగా నిర్వహించాలని జనగామ జిల్లా లంబాడ విద్యార్థి సేన జిల్లా ఉపాధ్యక్షులు కెలోత్ ప్రవీణ్ నాయక్ ప్రభుత్వాన్ని కొరడం జరిగింది.

## గేటుపల్లికి చెందిన బాధావత్ బిక్షపతి అకాల మరణం చెందగా మృతదేహాన్ని సందర్శించిన నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గేటుపల్లి కి చెందిన బాధవత్ బిక్షపతి అకాల మరణం చెందగా నర్సంపేట మార్చురిలో వారి మృతదేహన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య ,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంపాణి,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న,మండలం నాయకులు వాగ్య నాయక్,మాతంగి రాజు గొల్లపల్లి సర్పంచ్ మైల కుమారస్వామి,ఉప సర్పంచ్ కత్తుల సదానందం,చంద్రుగొండ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సిరిపోతుల సురేష్, మాజీ అధ్యక్షులు సంగని రాజు, వద్దే సురేష్, వార్డు సభ్యులు బక్కి శివకృష్ణ,తదితరులు ఉన్నారు.

## చెస్ టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రతిభ చాటిన వేదాదిత్యం

- శాలువ పూల మాలలతో ఘనంగా సత్కరించిన డైరెక్టర్ ఎం.ఏ. సత్తార్, ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 10:** షాద్‌నగర్: పట్టణ కేంద్రంలోని ఇండియన్ హైడ్స్ పాఠశాలలో నిర్వహించిన చెస్ టోర్నమెంట్‌లో విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ పాఠశాలల నుంచి సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొని చదరంగం క్రీడలో ఉత్సాహంగా పోటీపడ్డారు. ఈ పోటీల్లో కృష్ణవేణి ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి వేదాదిత్యం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విజేతగా నిలిచాడు. తన చురుకైన ఆలోచనశక్తి, వ్యూహాత్మక ఆటతీరుతో అందరినీ ఆకట్టుకున్నాడు. విజేతను కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ ఎం.ఏ. సత్తార్, ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా, చెస్ మాస్టర్ వానరసి జగన్ ఆధ్వర్యంలో ఘనంగా అభినందించి సత్కరించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

## సీఎం కప్ 2026 వాలీబాల్‌లో షాద్‌నగర్ జట్టు రన్నరప్




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 10:** సీఎం కప్2026 రంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ బాలుర విభాగంలో షాద్‌నగర్ జట్టు ద్వితీయ స్థానంతో మెరిసింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో కల్వకుర్తి జట్టుతో సమానంగా తలపడిన షాద్‌నగర్, స్వల్ప తేడాతో ఓటమి పాలై రన్నరప్‌గా నిలిచింది. టోర్నమెంట్ ఆరంభం నుంచే షాద్‌నగర్ జట్టు చక్కటి ఆటతీరుతో ఆకట్టుకుంది. తొలి రౌండ్‌లో విజయం సాధించిన జట్టు, రెండో రౌండ్‌లో ఓడిపోయినా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా మూడో రౌండ్ నుంచి ఆధిపత్యం ప్రదర్శించింది. అయితే రొటేషన్ సిస్టమ్ కారణంగా చివరి క్షణాల్లో వెనుకబడటంతో ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. జట్టు ఆటగాళ్ల సమన్వయంతో ఆడి ప్రతిభ చాటారు. క్రీడాకారుల ప్రదర్శనపై షాద్‌నగర్ జోనల్ సెక్రటరీ వి. బాలయ్య, పీడీ రాజశేఖర్ రెడ్డి, పీడీ శ్రీలత, పీడీ రమేష్, పీడీ శ్రీనివాస్, పీడీ గోపాల్, పీడీ శిరీష, పీడీ మోనాలిసా, పీడీ చైతన్య, రవిపేట్, నర్మదపేట్, రాధికపేట్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మండల విద్యాధికారి మనోహర్‌కు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. షాద్‌నగర్ క్రీడా రంగానికి ఇది గర్వకారణమని స్థానికులు పేర్కొన్నారు.

## సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్ చేతుల మీదుగా ఎన్ఎస్ఎస్ క్యాంప్ ప్రారంభం

- శుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై గ్రామస్థులకు అవగాహన
- సమాజ సేవలో ముందున్న సెయింట్ ఆన్స్ విద్యార్థినులు
- విద్యార్థినుల సేవాభావానికి ప్రశంసించిన గ్రామ సర్పంచ్






**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 10:** నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కోడిచర్ల రాజేశ్వరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామస్థులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు గ్రామ శుభ్రత కార్యక్రమాలు, చెత్త తొలగింపు, మొక్కల నాటకం, ఆరోగ్య అవగాహన ర్యాలీలు, వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు విద్య, ఆరోగ్యం, స్వచ్ఛత, సామాజిక బాధ్యతలపై సూచనలు అందించారు. సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్ మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధికి విద్యార్థుల సేవలు ఎంతో అవసరమని, ఇలాంటి శిబిరాలు గ్రామాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా. విజయరాణి ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు సామాజిక సేవా భావంతో ముందుకు రావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థినులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ మహిత దేవల, బీవెర్లీ జాన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన సిపి



**తొలి అక్షరం/హన్మకొండ, ఫిబ్రవరి 10:** పరకాల మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పరకాల మండల కేంద్రంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సామగ్రి పంపిణీ జరుగుతున్న తీరుపై పోలీస్ సంబంధిత అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇదే కళాశాలలో ఏర్పాటు ఎన్నిక లెక్కింపు కేంద్రాలతో పాటు, బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరిచే స్ట్రాంగ్ రూంలను పోలీస్ కమిషనర్ అడిషినల్ కలెక్టర్ రవితో కలసి పరిశీలించారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లపై పోలీస్ సంబంధిత రెవేన్యూ అధికారులకు పలు సూచనలు చేయగా, లెక్కింపు సజావుగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై పోలీస్ కమిషనర్ పర్కాల ఏసిపి సతీస్ బాబుకు అదేశాలు జారీచేసారు. అదే విధంగా బ్యాలెట్ బాక్స్‌లను భద్రపర్చే స్ట్రాంగ్ రూం లను సైతం పోలీస్ కమిషనర్ పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రేపు జరిగే ఎన్నికలను సజావుగా, ప్రశాంతమైన వాతవరణం నిర్వహించేందుకు అధికారులందరు సన్నద్ధం కావాలని, ఎవరైన ఎన్నికల నియమాలను అతిక్రమించ కుండా జాగ్రత్త పడాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను అదేశించారు. పోలీస్ కమిషనర్ వెంట స్థానిక ఆర్డీఓ నారయణ, ఏసిపి నాగయ్య , ఇన్స్‌స్పెక్టర్లు క్రాంతి కుమార్, రంజిత్ కుమార్, ఎస్.ఐ అశోక్ కూమార్‌తో ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

## 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- సంఘటిత అసంఘటిత కార్మికులకు పిలుపు
- ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు కస్తూరి రవి

**తొలి అక్షరం/హన్మకొండ, ఫిబ్రవరి 10:** కార్మిక హక్కులను నిల బెట్టుకునేందుకు నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జాతీయ కార్మిక సంఘాలు ఒకటే చేస్తున్న సమ్మెలో సంఘటితం అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెకు తరలి రావాలని ఐ ఎన్ టి యు సి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కస్తూరి రవి ఒక ప్రకటనలో తెలిపారు. కార్మిక వర్గం చికాగో నగరంలో కొట్లాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల పొట్ట కొట్టి నాలుగు లేబర్ కోడ్ విధానాలను తీసుకువచ్చి ఆదాని అంబానీ బడ కార్పొరేట్ పెట్టుబడి దారులకు కొమ్ముకాస్తూ మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని వారు అన్నారు ఇకనైనా కార్మిక లోకం కళ్ళు తెరిస్తే ఎలా ఉంటుందో మోడీ ప్రభుత్వం చూడ బోతుందన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్ విధానాలను వెంటనే వెనక్కు తీసుకోవాలని వారు అన్నారు లేనిచో కేంద్రంపై మరింత ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందన్నారు ఇందుకుగాను ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు బ్యాంకు ఉద్యోగులు మరియు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల తో పాటు ఆర్టీసీ కార్మికులు ఆటో ఇతర క్యాబ్ హెవీ వేకిల్స్ డ్రైవర్లు మరియు సిటీలో ఉన్న అన్ని షాపింగ్ మాల్స్ మున్సిపాలిటీ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

